# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 290 | హైదరాబాద్ | ఆదివారం | 06-04-2025 | పేజీలు: 08


## మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ..

### వక్ఫ్ బోర్డు బిల్లుపై పార్లమెంటులో చర్చ

రాహుల్ గాంధీ వెన్నుచూపారన్న కవిత

రాహుల్ గాంధీ

ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

సోనియా గాంధీ

పార్లమెంట్‌కే రాలేదని విమర్శ



2

## హైదరాబాద్‌లో జోరుగా డ్రగ్స్ వ్యాపారం..

ముంబై సాఫ్ట్ వేర్ కంపెనీల పని చేసిన తేజస్

అక్కడకే డ్రగ్స్ తీసుకోవడం అలవాటు

తేజస్ కట్టాకు అమెరికా పౌరసత్వం

తాజాగా హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్మకం

పక్కా సమాచారంతో పట్టుకున్న పోలీసులు



2



2

## అదే సరైన జడ్జిమెంట్

నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం

పిల్లలకు విషం పెట్టి చంపి

తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది

పిల్లలు చనిపోయారని చెప్తే..

నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు

కాంగ్రెస్ ఎంత చెప్పినా

## అవి మోడీ బియ్యమే

దళితులపై కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని చాటుతోంది

ప్రధాని మోడీ బియ్యం పంపిణీకి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు

మోడీ బియ్యం కోసం ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి వచ్చింది

కాస్త విజ్ఞతతో వ్యవహరించాలి :కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్




2

## కేటీఆర్ మాటలపై క్యాడర్ చర్చలు..?

బీఆర్ఎస్ హామీల వెనుక రాజకీయ వ్యూహం

హెచ్‌సీయూ భూములపై కేటీఆర్ దృష్టి

తెర పైకి తెలంగాణ తల్లి విగ్రహం, లగచర్ల భూముల అంశం




2



మార్చి 2026 నాటికి దేశంలో

## మావోయిస్టులు లేకుండా చేస్తాం..

మావోయిస్టులు లొంగిపోవాలని సూచన

2

## “2000 ఎకరాల్లో ఎకో పార్క్”..

కంచ గచ్చిబౌలి భూములపై మంత్రులు కీలక ప్రతిపాదన..

అతి పెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేయాలని సూచన

400 ఎకరాలతో పాటు మరో 1600 సేకరించాలని సూచన

2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్

రాజీవ్ పార్క్‌గా పేరు పెట్టాలని ప్రతిపాదన




2




“వక్ఫ్ బిల్లు”ను ఛాలెంజ్ చేస్తూ

## సుప్రీంకోర్టుకు ఆప్ ఎమ్మెల్యే..

- వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్..
- సుప్రీంని ఆశ్రయించిన ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్..
- ఇప్పటికే అసదుద్దీన్ ఓవైసీతో, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిటిషన్లు..

2

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్‌కు బానిసలు..

# ఇదే నిదర్శనం!

హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది

హైద్రాబాద్ ను మజ్లిస్ పార్టీ కి అప్పగించారు

మజ్లిస్ పార్టీ కి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

2



ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు

## మరో ముందడుగు


- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవకు సానుకూల ఫలితం
- వాయుసేన, పౌర విమానయాన సేవలకు పచ్చజెండా
- ప్రధాని, రక్షణమంత్రికి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు

కోడ్ వర్డ్స్, సీక్రెట్ గ్రూప్స్..

బెట్టింగ్ మాఫియా

## కొత్త ప్లాన్

- వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కోడ్ లాంగ్వేజ్‌లో బెట్టింగ్ మాఫియా
- పోలీసుల నిఘా, స్పెషల్ టీంల ఏర్పాట్లతోనూ బెట్టింగ్ ఆగడం లేదు




2

# కేటీఆర్ మాటలపై క్యాడర్ చర్చలు..?

- **బీఆర్ఎస్ హామీల వెనుక రాజకీయ వ్యూహం**
- **హెచ్సీయూ భూములపై కేటీఆర్ దృష్టి**
- **తెరపైకి తెలంగాణ తల్లి విగ్రహం, లగచర్ల భూముల అంశం**

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

ఎన్నికలకు ఇంకా చాలా కాలం ఉంది. ఎన్నికల్లో గెలుస్తామో లేదో కూడా తెలియదు. కానీ ప్రతిపక్షంలో ఉన్న ఈ పార్టీ హామీల మీద హామీలు గుప్పిస్తుంది. అధికారంలోకి వస్తే తాము ఇది చేస్తాం అది చేస్తామంటూ చెబుతోంది. ఇలా హామీలు ఇవ్వడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయా లేదా క్యాడర్లో కాన్ఫిడెన్స్ కోసమే ఈ హామీలు ఇస్తున్నారా...?

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి జనాల సమస్యలను ఏకరవు పెడుతూ పబ్లిక్ లోకి వెళ్తుంది.. జనాల సమస్యలను ఏకరువు పెడుతూనే పార్టీని కూడా బలోపేతం చేసే దిశగా వెళుతుంది బి ఆర్ ఎస్. అందుకోసమే పార్టీ క్యాడర్ కు కాన్ఫిడెన్స్ ఇచ్చే మాటలు చెబుతున్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అవకాశం వచ్చినప్పుడల్లా వచ్చే ఎన్నికల తర్వాత చేయబోయే పనుల గురించి బల్ల గుద్ది చెప్తున్నారు. హామీల రూపంలో కాకుండా ఆర్డర్ రూపంలోనే చెప్పేస్తున్నారు కేటీఆర్. పార్టీ మీటింగ్ లైనా మీడియా సమావేశాలైన నిరసన కార్యక్రమాల్లో అయినా కేటీఆర్ ఇప్పుడు కాన్ఫిడెంట్ గా కొన్ని మాటలు చెబుతున్నారు. ఆయన చెప్పే మాటలన్నీ ఇప్పుడు కేడర్ లో ఇటు జనాల్లో చర్చనీయాంశ అంశాలుగా మారాయి.

ప్రధానంగా ఇప్పుడు చర్చ జరుగుతున్న hcu భూముల విషయంలో కేటీఆర్ గురువారం జరిగిన మీడియా సమక్షంలో ఓ మాట చెప్పారు. hcu భూములు సంబంధించి కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని ఆ విషయం తను ఇప్పుడు చెబుతున్నానంటూ ప్రకటించారు. తాము అధికారంలోకి రాగానే ఆ 400 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని అది పబ్లిక్ కి ఉపయోగపడే విధంగా ఎకో పార్క్ చేస్తామని ప్రకటించారు కేటీఆర్. అంతటితో ఆగకుండా ఈ భూముల వేలంలో ఎవరు కూడా పాల్గొన కూడదు అంటూ హెచ్చరించారు. ఎవరైనా భూముల వేలంలో పాల్గొని ఆ భూమి దక్కించుకున్న సరే..తమ అధికారంలోకి రాగానే అది లాక్కుంటామని కుండబద్దలు కొట్టారు కేటీఆర్. ఇది మాత్రమే కాకుండా గతంలో లగచర్ల భూముల విషయంలో కూడా భూసేకరణ రద్దు చేస్తామని తమ అధికారంలోకి రాగానే వెంటనే ఆ పని చేస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే అంశం సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుచేసిన అంశంపై కూడా కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాము అధికారంలోకి రాగానే ఇప్పుడు పెట్టిన ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తామని చెప్పారు కేటీఆర్. సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్ కి పంపిస్తాం అంటూ కూడా కేటీఆర్ చెప్పారు.

ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కూడా దాటలేదు. ప్రతిపక్షంగా గట్టి పాత్ర కూడా బీఆర్ఎస్ పోషించట్లేదని ఒకవైపు విమర్శలు వస్తుంటే మరోవైపు వచ్చేది తమ ప్రభుత్వమే అని.. ఆ ప్రభుత్వంలో ఈ నిర్ణయాలు తీసుకోబోతున్నామంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా చర్చ జరుగుతుంది. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు బీఆర్ఎస్ చేయలేదు. ఇప్పుడు అధికారంలోకి వస్తే చేస్తామని ఎందుకు చెబుతున్నారు అంటూ రాజకీయ విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ క్యాడర్లో ఉత్సాహం లేపేందుకు కేటీఆర్ మాట్లాడుతున్నారేమో అనుకుంటున్నారు విశ్లేషకులు.

## “వక్ఫ బిల్లు”ను ఛాలెంజ్ చేస్తూ
# సుప్రీంకోర్టుకు ఆప్ ఎమ్మెల్యే..

- **వక్ఫ బిల్లుపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్..**
- **సుప్రీంని ఆశ్రయించిన ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్..**
- **ఇప్పటికే అసదుద్దీన్ ఓవైసీతో, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిటిషన్లు..**

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన చారిత్రాత్మక ‘‘వక్ఫ సవరణ బిల్లు 2025’’ని పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి సంతకంతో బిల్లు చట్టంగా మారబోతోంది. పార్లమెంట్ లో చర్చ సందర్భంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పార్టీలు బిల్లుకు మద్దతు పలికాయి. కాంగ్రెస్, ఎస్పీ, ఆప్, ఎంఐఎం, టీఎంసీ వంటి ఇండీ కూటమి పార్టీలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయి. ఎన్డీయే ప్రభుత్వానికి సంఖ్యా బలం ఉండటంతో బిల్లు సులభంగానే పాస్ అయింది.

ఇదిలా ఉంటే, ప్రస్తుతం వక్ఫ బిల్లును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావెద్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా, ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్ కూడా వక్ఫ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు.

అమనతుల్లా ఖాన్ తన పిటిషన్‌లో.. ఈ సవరణలు ముస్లింల మతపరమైన, సాంస్కృతిక స్వయంప్రతిపత్తిని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జోక్యం మైనారిటీలు తమ మతపరమైన, స్వచ్ఛంద సంస్థలను నిర్వహించే హక్కులను దెబ్బతీస్తుందని పిటిషన్‌లో చెప్పారు. అయితే, ఈ చట్టం ముస్లిం మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుందని, వక్ఫ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను పెంచుతుందని బీజేపీ చెబుతోంది. వక్ఫ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటను సవాల్ చేస్తూ, సమానత్వ హక్కు, మతపరమైన వ్యవహారాల నిర్వహణ, మైనారిటీల హక్కులతో సహా ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తుందని ఆప్ ఎమ్మెల్యే తన వాదనల్ని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# “2000 ఎకరాల్లో ఎకో పార్క్”..

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

కంచ గచ్చిబౌలి భూములపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల కీలక ప్రతిపాదన సమర్పించారు.. ఈ వ్యవహారంపై భేటీ అయిన మంత్రులు.. కంచ గచ్చిబౌలి భూముల్లో అతి పెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. బర్డ్ పార్క్, బట్టర్ ఫ్లై గార్డెన్, తాబేళ్ల పార్క్, ఫ్లవర్ గార్డెన్ ఏర్పాటు, లేక్స్ అండ్ రాక్స్ కు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.. ప్రభుత్వ భూమి 400 ఎకరాలతో పాటు మరో 1600 ఎకరాలు సేకరించాలని సూచించారు.. రాజీవ్ పార్క్ గా పేరు పెట్టాలని ప్రతిపాదనలో తెలిపారు.. 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్ ఏర్పాటు చేయాని.. ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా హెచ్ సీయూ 1600 ఎకరాలు కలిపి ఏర్పాటు చేయాలన్నారు... ఈ నిర్మాణం హైదరాబాద్ కే తలమానికంగా మారుతుందన్నారు.

మరోవైపు.. హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై కాంగ్రెస్ నేతల కీలక భేటీ జరగనుంది. ఈ నేపథ్యంలో నేడు ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్ కు రానున్నారు. సాయంత్రం 5 గంటలకు హెచ్‌సీయూ భూముల విషయంలో ప్రభుత్వం నియమించిన మంత్రి వర్గ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సమావేశం కానున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మీనాక్షి నటరాజన్ గాంధీ భవన్‌లో ఎన్ఎస్‌యూఐ నాయకులతో సమావేశం కానున్నారు. ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో మరి కొన్ని రోజుల్లో తెలిసే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో జోరుగా డ్రగ్స్ వ్యాపారం..

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

పుట్టింది ఇండియాలో.. పెరిగింది అమెరికాలో.. ప్రస్తుతం బేగంపేట్ లో నివాసం.. ఇండియాకు తిరిగి వచ్చిన అనంతరం ముంబైలో చేసిన ఉద్యోగంతో జోరుగా పరిచయాలు ఏర్పడ్డాయి. అక్కడే డ్రగ్స్ అలవాటు పడ్డాడు. ఇంకేముంది.. డ్రగ్స్ తీసుకునే వ్యక్తి నుంచి డ్రగ్స్ అమ్మకం వ్యక్తిగా ఎదిగాడు. తేజస్ కట్ట (29) అనే వ్యక్తికి అమెరికా పౌరసత్వం ఉంది. ఇండియాలో పుట్టినటువంటి తేజస్ కట్ట వన్ ఇయర్ ఉండగానే తల్లిదండ్రులతో పాటు అమెరికాకు వెళ్లాడు అమెరికాలో పౌరసత్వం కూడా ఉంది. చివరకు ఏమైందో తెలియదు కానీ.. కొడుకు బేగంపేట్ లో తల్లిదండ్రులు మరోచోట నివాసముంటున్న పరిస్థితి.

హైదరాబాద్‌కు రాకంటే ముందు ముందు తేజస్ రెండేళ్ల పాటు ముంబైలో ఉద్యోగం చేశాడు. ముంబైలో ఉద్యోగంతో పాటు అన్ని రకాల డ్రగ్స్ ను అలవాటు చేసుకున్నాడు. ముంబై నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడ రీగాక్స్ అనే కంపెనీలో ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నాడు. తేజస్‌తో పాటు సోహెల్ అహ్మద్ (29) అనే వ్యక్తి కూడా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. ఇంకేముంది.. ఈ ఇద్దరు వ్యక్తులు కలిసి డ్రగ్స్ అమ్మకానికి దిగారు. ప్రతి 15 రోజులకు ఒకమారు ముంబైకి వెళ్లి ఈ ఇద్దరు చెరస్, ఎల్ ఎస్ డి బ్లాస్ట్, ఓ జి కుష్ లాంటి డ్రగ్స్ ను ముంబై నుంచి తీసుకువచ్చి హైదరాబాద్‌లోని సన్ సిటీ ప్రాంతంలో అమ్మకాలు జరుపుతూ ఉంటారు. ఈ ఇద్దరికి తాజాగా పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# కోడ్ వర్డ్స్, సీక్రెట్ గ్రూప్స్.. బెట్టింగ్ మాఫియా కొత్త ప్లాన్

- **ఐపీఎల్ సీజన్‌తో యువతలో బెట్టింగ్ వ్యసనం పెరుగుతోంది**
- **వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కోడ్ లాంగ్వేజ్‌లో బెట్టింగ్ మాఫియా**
- **పోలీసుల నిఘా, స్పెషల్ టీంల ఏర్పాట్లతోనూ బెట్టింగ్ ఆగడం లేదు**

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**



ఐపీఎల్ వచ్చిందంటే చాలు.. 45 రోజులు పాటు యువత బెట్టింగ్ ఆడుతూనే ఉంటారు ..బాల్ ..బాల్.. కి బెట్టింగ్ చేస్తూ డబ్బులు పోగొట్టుకునే వాళ్ళు పోగొట్టుకుంటారు.. వచ్చేవాళ్ళకు వస్తేనే ఉంటాయి ..ఆన్లైన్ బెట్టింగ్లపై నిఘా ఉండడంతో ఇప్పుడు వాట్సాప్ లో టెలిగ్రామ్ లో బెట్టింగ్లో మొదలయ్యాయి.. బెట్టింగ్ మాఫియా చిన్న గ్రూపులను తయారుచేసి ఆ గ్రూపుల ద్వారా బెట్టింగ్ ఆడిస్తుంది ..స్థాయిని బట్టి గ్రూపులు ఏర్పాటు చేసి పెట్టి నిర్వహిస్తది. జాతీయ అంతర్జాతీయ స్థాయి నుంచి గల్లి వరకు బెట్టింగ్ స్వేచ్ఛగా నడుస్తుంది. బెట్టింగ్ మాఫియాని కంట్రోల్ చేసేందుకు అటు పోలీసులు నానా ప్రయత్నాలు చేస్తున్నారు బెట్టింగ్ అనేది లేకుండా చేయాలని ప్లాన్ చేస్తున్నారు కానీ మాఫియా మాత్రం వాట్సాప్ టెలిగ్రామ్ ఇంస్టాగ్రామ్ లో కోడ్ భాషల్లో ఈ బెట్టింగులు నిర్వహిస్తుంది. ఎవరైతే బెట్టింగ్ పాలుపంచుకుంటున్నారో వాళ్లకు డైరెక్టుగా లింకులు వస్తున్నాయి ..అదే మాదిరిగా బెట్టింగ్ ఆడుతున్న వారికి వాట్సప్ గ్రూపులో యాడ్ అయిపోతున్నారు ..టెలిగ్రామ్ లో లెక్కలేనంత లిమిట్స్ లేకపోవడంతో అందులో చాలామంది ఆడ్ అవుతున్నారు ..గుట్టు గా పర్సన్ టు పర్సన్ నడుస్తున్న ఈ బెట్టింగ్ వ్యవహారం చేసేందుకు అధికారులు సైతం తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.. హాట్ ఫేవరెట్ గా ఉన్న జట్లపైన ఈ డబ్బులు మరీ ఎక్కువగా పెట్టేస్తున్నారు. చాలామంది అప్పులు చేసి మరీ బెట్టింగ్ ఆడుతున్నారు.. బెట్టింగ్ మాఫియాని కట్టడి చేయడానికి అధికారులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు అయినప్పటికీ కూడా బెట్టింగ్ కంట్రోల్ లోకి రాకపోగా విపరీతమైపోయింది..

జట్టు.. కెప్టెన్ ... ఓవర్ ..సిక్స్ లు ఫోర్లు గ్రౌండ్ ఇలా ఒకటేమిటి క్రికెట్లో ఉన్న అన్నిటి మీద బెట్టింగ్ నడుస్తుంది.. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా జోరుగా సాగుతోంది. జూదం వ్యసనంలా మారి జేబులు ఖాళీ చేస్తోంది. క్రికెట్, ఆటగాళ్లపై అభిమానం హద్దు మీరి యువతలో వ్యసనంగా మారుతోంది. ఆటను చూసి ఆనందించాల్సి పోయి ఏకంగా బెట్టింగ్‌కు పాల్పడుతూ ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. వేలాది రూపాయలు బెట్టింగ్ కాస్తూ కొందరు యువకులు అప్పుల పాలవుతున్నారు. ఈ బెట్టింగ్ వ్యవహారం పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలకూ చేరింది. బెంగళూరు రాయల్ చాలెంజ్, గుజరాత్ టైటాన్స్ జట్లపై పది వేలు పోయినయిరా. ఆర్సీబీ గెలుస్తుందని పది వేలు బెట్టింగ్ పెట్టిన జీటీ గెలిచిందిరా. నా డబ్బులే కాదురా పది మందిమి ఆర్సీబీ గెలుస్తుందని పది వేల చొప్పున బెట్టింగ్ పెటినం. అందరి డబ్బులు పోయినయ్..” ఇదీ ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణ. ఐపీఎల్ బెట్టింగ్ జోరుగా సాగుతుందనడానికి వీరి సంభాషణే ఉదాహరణగా చెప్పొచ్చు. మ్యాచ్‌కు ముందుగానే జట్టు బలాలను అంచనా వేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. కొందరు అభిమాన కెప్టెన్లపై నమ్మకంతో బెట్టింగ్‌కు దిగుతుండగా.. మరికొందరు జట్టులోని క్రీడాకారులు ఆటతీరుపై బెట్టింగ్‌లు కాస్తున్నట్లు తెలిసింది. ఒక్కోసారి వారి అంచనాలు తారుమారై నష్టపోతున్నట్లు తెలిసింది.

బెట్టింగ్ చెల్లింపులు అన్నీ ఫోన్ పే ద్వారానే సాగుతున్నాయి. బెట్టింగ్‌లో పాల్గొనే వ్యక్తులు మధ్యవర్తికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. ఏ జట్టు గెలిస్తే ఆ జట్టు తరపున బెట్టింగ్ కాచిన వ్యక్తికి మధ్యవర్తి డబ్బులు చెల్లించే విధంగా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. అధికారులు స్పందించి బెట్టింగ్‌లకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉంది. లేదంటే మే నెల 25న జరిగే ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ వరకు బెట్టింగ్‌ల జోరు కొనసాగే అవకాశాలున్నాయి.. ఇప్పటికే చాలామంది బెట్టింగ్ యాప్లలో డబుల్ పెట్టి పోగొట్టుకున్నారు.. కొంతమంది యువకులు ఆత్మహత్య చేసుకున్నారు.. కొందరు తీరని ఆర్థిక నష్టాల్లో కోరుకొని పోయారు ..అయితే ఈ బెట్టింగ్ యాప్లు కావచ్చు బెట్టింగ్లకు పాల్పడవద్దని పోలీసులు సూచిస్తున్నారు.. బెట్టింగ్ అంతా కూడా మాయ అని దాని ఉచ్చులో పడవద్దు అని అధికారులు చెప్తున్నారు..

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మజ్లిస్‌కు బానిసలు..

- **హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది**
- **హైద్రాబాద్ ను మజ్లిస్ పార్టీ కి అప్పగించారు**
- **మజ్లిస్ పార్టీ కి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది**
- **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఓటర్లు తమ ఓటును ఆత్మసాక్షిగా వినియోగించాలని కోరారు. మజ్లిస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు క్షమించరనిదని హెచ్చరించారు. మజ్లిస్ మద్దతు కోసమే బీఆర్ఎస్ పోటీ చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను వేర్వేరుగా చూడాల్సిన అవసరం లేదని, ఇవి రెండు కాదు ఒకటేనని స్పష్టం చేశారు. బీజేపీ నుంచి వెళ్లిపోయిన నేతలకు కూడా విజ్ఞప్తి చేస్తూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. అన్ని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్ కుమార్‌రెడ్డి జగ్జీవన్ రామ్ గురించి మాట్లాడారు. “మంచి విద్యావేత్త, మానవతా వాది జగ్జీవన్ రామ్. రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని ఉప ప్రధాని మంత్రి వరకు ఎదిగారు. ఎమర్జెన్సీ లో ఇందిరా గాంధీ కి వ్యతిరేకంగా బయటకు వచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తి గా తీసుకొని అందరికీ హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తి. 1977 లో తన పార్టీ నీ జనతా పార్టీ లో విలీనం చేశారు. ఆయనను ప్రధానిగా ప్రకటించి 1980 లో బీజేపీ ఎన్నికలకు వెళ్ళింది... కానీ దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అడ్డుకుంటుంది. ఆయన్ను ప్రధాని కాకుండా అడ్డుకున్నది దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ.ఆయన ఆలోచన విధానం తో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే అంకిత భావంతో మోడీ ప్రభుత్వం పని చేస్తుంది. ఆయనతో పాటు కల్సి కూర్చునే అవకాశం ఒక విద్యార్థి నేతగా నాకు 1978 లో వచ్చింది.. నా రాజకీయ ప్రస్థానం అయన సభతోనే ప్రారంభం అయింది.” అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

వక్ఫ బోర్డు బిల్లుపై పార్లమెంటులో రాహుల్ గాంధీ వెన్నుచూపారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థతో ఆమె మాట్లాడారు. మైనారిటీలపై కాంగ్రెస్ కపట ప్రేమ చూయిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసి కీలకమైన వక్ఫ చట్ట సవరణ బిల్లుపై చర్చలో లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. ప్రియాంక గాంధీ అతి ముఖ్యమైన ఈ బిల్లు సమయంలో పార్లమెంటుకు హాజరు కాకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు.

భారతదేశంలోని కోట్లది మంది ప్రజలకు సంబంధించిన అంశంలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల సమయంలోనే వీళ్లకు మైనారిటీలు గుర్తొస్తారా? అని నిలదీశారు. దేశంలోని మైనారిటీలను కాపాడుతామని ప్రగల్భాలు పలికే రాహుల్ గాంధీ వక్ఫ బిల్లుపై చర్చలో ఎందుకు మాట్లాడలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ, మైనారిటీల హక్కులను కాలరాసే వాక్ఫ చట్ట సవరణ బిల్లు పై ఎందుకు మాట్లాడలేదని అడిగారు.కాగా.. మోడీ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ (సవరణ) బిల్లు-2025ను లోకసభ, రాజ్యసభలు ఆమోదించాయి. లోక్‌సభలో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 ఓట్లు వేశారు. అంతకుముందు మంగళవారం.. మధ్యాహ్నం 12 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా వాడీవేడీగా చర్చ కొనసాగింది. ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీయడానికి మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విపక్షాలు మండిపడ్డాయి. ఈ సమావేశాలకు సోనియా గాంధీ దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరైనప్పటికీ ఈ బిల్లుపై ఏం మాట్లాడలేదు. ఈ అంశాన్ని తాజాగా ఎమ్మెల్సీ కవిత లేవనెత్తారు.

# కాంగ్రెస్ ఎంత చెప్పినా అవి మోడీ బియ్యమే

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దళితులను అవమానించే పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లాంటి గొప్ప దళిత నాయకులను అడుగడుగునా అవమానించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఇందిరా గాంధీ నేతృత్వంలో దళితుడు ప్రధాని అవతాడన్న పరిస్థితి ఏర్పడుతుందని భయపడి దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించారని బండి సంజయ్ ఆరోపించారు. “దళితులకు నిజంగా అండగా నిలిచే పార్టీ ఏదో ప్రజలు ఆలోచించాలి,” అని పిలుపునిచ్చారు.

మోడీ బియ్యం విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ బియ్యం పంపిణీకి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజలకు అది సక్రమంగా అందించడంలో విఫలమవుతోందని వ్యాఖ్యానించారు. “మోడీ బియ్యం కోసం ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ పెళ్లికి వెళ్లి మంగళహారతులు పెట్టినట్టు వ్యవహరిస్తోంది,” అంటూ ఎద్దేవా చేశారు.

# మార్చి 2026 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తాం..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో ‘‘లాల్ ఆతంక్’’ పట్టు నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటున్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెంటట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు.

# అదే సరైన జడ్జిమెంట్

- **నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం**
- **పిల్లలకు విషం పెట్టి చంపి తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది**
- **పిల్లలు చనిపోయారని చెప్తే.. నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు**

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

కొన్ని రోజుల క్రితం ముగ్గురు పిల్లలను కన్న తల్లే కర్కశంగా చంపిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అమీన్ పూర్ లో రజిత, చెన్నయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. వీరి సంసారంలో గెట్ టు గెదర్ పార్టీ చిచ్చుపెట్టింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్లిన రజిత టెన్త్ క్లాస్ లో తనతోపాటు చదువుకున్న శివతో పాత పరిచయానికి బీజం పడింది. ఇంకేముంది.. భర్త అంటే ఇష్టం లేని రజిత శివతో చనువు పెంచుకుంది. కొంత కాలం నుంచి అక్రమ సంబంధం కొనసాగుతోంది.

తన జీవితాన్ని శివతోనే గడపాలని నిర్ణయించుకున్న రజిత తనను పెళ్లి చేసుకోవాలని శివను కోరింది. అయితే పిల్లలను చంపేసి వస్తే పెళ్లి చేసుకుంటానని శివ రజితకు సలహా ఇచ్చాడు. తాను కోరుకున్న జీవితం దక్కాలంటే పిల్లలను భర్తను అడ్డుతొలగించుకోవాని నిర్ణయించుకుంది. ఓ రోజు రాత్రి పిల్లలకు ఊపిరాడకుండా చేసి చంపేసింది. ఆ తర్వాత తనకు కడుపునొప్పి వస్తుందని నాటకం ఆడింది. వెంటనే భర్త చెన్నయ్య ఆమెను హాస్పిటల్ కు తీసుకెళ్లాడు. పిల్లలు ఎలా చనిపోయారో తెలియక చెన్నయ్య కన్నీరు మున్నీరుగా విలపించాడు. అయితే మొదట చెన్నయ్య మీదనే అనుమానం వ్యక్తం చేశారు. కానీ పోలీసులు రంగంలోకి దిగి తమదైన స్టైల్లో విచారణ చేపట్టగా రజిత అసలు బాగోతం వెలుగులోకి వచ్చింది.

ప్రియుడు శివతో కలిసి జీవించేందుకు తానే పిల్లలను చంపినట్లు పోలీసుల విచారణలో తెలిపింది. దీంతో పోలీసులు రజితను, ప్రియుడు శివను అరెస్ట్ చేశారు. ఇదిలా ఉంటే భర్త చెన్నయ్య తన పిల్లల మృతిని జీర్ణించుకోలేకపోతున్నాడు. దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్నాడు. నన్ను చంపి నా పిల్లల్ని వదిలిపెట్టినా బాగుండేది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. చెన్నయ్య మాట్లాడుతూ.. నాకు నా భార్యకు 20 ఏళ్ల తేడా ఉంది.. నా భార్య నన్ను కొన్ని నెలలుగా మునగ చెట్టు ఎక్కించి భజన చేసింది.. నన్ను రెండో పెళ్లి చేసుకోవడానికి నా ఆస్తి ఆమె పేరు మీద రాస్తేనే చేసుకుంది..

శివకుమార్ ని కలిసిన తర్వాత నుంచి నా భార్య ప్రవర్తనలో మార్పు వచ్చింది.. పిల్లలకు విషం పెట్టి చంపి తాను ఆత్మహత్యయత్నం నాటకం ఆడింది.. పిల్లలు చనిపోయారని చెప్తే..నా భార్య కంటి నుంచి చుక్క నీరు కూడా రాలేదు.. నా భార్య నన్ను క్షమించమని కోరితే మన్నించే ప్రసక్తే లేదు.. నా భార్యకు చావే శరణ్యం చంపేయండి లేదంటే మరణశిక్ష విధించండి.. నా భార్యను ఎన్‌కౌంటర్ చేయండి.. అదే సరైన న్యాయం అంటూ చెన్నయ్య పోలీసులను కోరాడు.

# ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు మరో ముందడుగు




- **కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవకు సానుకూల ఫలితం**
- **వాయుసేన, పౌర విమానయాన సేవలకు పచ్చజెండా**
- **ప్రధాని, రక్షణమంత్రికి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్‌లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో పౌర విమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు రాజ్‌నాథ్ సింగ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. కీలకమైన ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతోపాటు..పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం లేఖలో చేశారు.

స్థానిక ప్రజలు, నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ కి 29 జనవరి, 2025 నాడు కిషన్‌రెడ్డి లేఖ రాశారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీనిపై రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ.. 4 ఏప్రిల్, 2025 (శుక్రవారం) కిషన్‌రెడ్డికి లేఖరాశారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను కిషన్‌రెడ్డి హృదయపూర్వకంగా స్వాగతించారు. ఇందుకుగానూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

ఈ నేపథ్యంలో కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉందన్నారు. దీంతో ఆదిలాబాద్‌తో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలనుంచి.. విమానాశ్రయాన్ని తెరిపించే విషయంలో చొరవతీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోందని స్పష్టం చేశారు. దీనిపై తాను 7 జూలై, 2022 నాడు, 15 ఫిబ్రవరి, 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాసిట్లు చెప్పారు. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే ప్రస్తావించినా.. రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 6 అక్టోబర్, 2021 నాడు నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు గుర్తు చేశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని విమర్శించారు.

ఇటీవలే వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తిచేసి ఇస్తే.. ఇతర మౌలికసదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుందని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుందని సంతోషం వ్యక్తం చేశారు. గతనెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను తాను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించిన సంగతి తెలిసిందే.

## బాబు జగ్జీవన్ స్ఫూర్తితో కులవివక్ష అసమానతల పై పోరాటాలు

# కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

**జిల్లాలో దళితులపై పెరిగిపోతున్న దాడులు**

**కొండాపూర్,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుండి కుల వివక్ష అసమానతలపై పోరాటాలు నిర్వహించారని అన్నారు.. స్ఫూర్తితో కులవివక్ష అసమానతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.సుదీర్ఘకాలం 40 సంవత్సరాల పాటు ప్రజా ప్రతినిధిగా అనేక హోదాల్లో సేవచేశారని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడినారని కొనియాడారు ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుదామని అన్నారు.సంగారెడ్డి జిల్లాలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని అగ్రకులాలకు చెందిన వ్యక్తులు దళితుల భూములు కాజేయాలని చూస్తున్నారని పేరుకే చట్టం అందరికీ సమానమని అంటున్నారని కానీ దళితులపై దాడులు జరుగుతున్న దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో గత అనేక సంవత్సరాలుగా దళితుల సమస్యలపై పోరాడిన నాయకుడు పల్లె సంజీవయ్య అని ఆయన పై దాడి కి కారణమైన వెంకట మురళీకృష్ణను తక్షణమే అరెస్టు చేయాలని జిల్లాలో దళితులపై దాడులు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్,న్యాయవాది సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్,దాసు నాయకులు శ్రీనివాస్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**నాంపల్లి,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** వార్షిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి మండల పరిధిలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో అంగరంగ వైభవంగ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆడపిల్ల బతుకు ఒగ్గు కథ, కోలాటం,డప్పుల ప్రదర్శన,బోనాలు,నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చిన తల్లిదండ్రులు పిల్లల ప్రదర్శన చూసి వారి ఆట పాటలను అద్భుతంగా ఉన్నాయని తన్మయత్వం చెందారు. ఇదివరకు మేము ఈ పాఠశాలలో ఈ విధంగా ఇన్ని కార్యక్రమాలను ఒకే వేదిక మీద ఒకేరోజులో ఒకేసారి నిర్వహించడం చూసింది ఇదే మొదటిసారి అని పాఠశాలకి ముఖ్యఅతిథిగా వచ్చిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెలిజాల కవిత అన్నారు అదేవిధంగా.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లల ప_ట్ల చూపుతున్న వివక్షతను రూపుమాపాలని,ఆడపిల్లను చదవనిద్దాం,బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం అని ఉద్బోధ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** చింతలపూడి మండలం ఫాతిమాపురం లో గాలి వాన బీభత్సానికి చెట్లు విరిగి నెలకొరిగి ప్రయాణికులు ఇబ్బందులు పడటం అటుగా వెళ్తున్న శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ స్వయంగా కారు దిగి స్థానికుల సహాయం తో నేలపడిన చెట్లను అయన తన భుజాల కెత్తుకుని రోడ్డు పైన లేకుండా వాహన దారులకు ఇబ్బంది లేకుండా తొలగించారు. ఇది గమనించిన వాహనదారులు ఎమ్మెల్యే కృషి పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## తాసిల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు.

**కొండాపూర్,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):**
మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ బి.అశోక్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారని, ఆయన చిన్నప్పటినుండే అన్యాయాలకు,కులవివక్షకు ఎదురునిలబడి,చదువులో ప్రతిభ చూపుతూ,సమాజాన్ని మార్చాలనే సంకల్పంతో ముందుకెళ్లారు అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. స్వతంత్ర్యానంతరం రక్షణ శాఖ మంత్రిగా పదవి అధిష్ఠించి, దేశానికి ఎంతో సేవ చేశారు.బాబు జగ్జీవన్‌రామ్ గారి జీవితమే ఒక పాఠశాల వంటిది. సామాజిక న్యాయం కోసం,పేద ప్రజల కోసం, వెనుకబడిన తరగతుల కోసం ఆయన పోరాడిన తీరు మనందరికీ ఆదర్శప్రాయం అని ,మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం,సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు ఆంజనేయులు,రవి కాంత్,కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా పోలీస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు.

**బాబు జగ్జీవన్‌రామ్ జీవితమే ఒక పాఠశాల వంటిది:ఎస్పీ పరితోష్ పంకజ్.**

**కొండాపూర్,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్,బాబు జగ్జీవన్‌రామ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారని, ఆయన చిన్నప్పటినుండే అన్యాయాలకు,కులవివక్షకు ఎదురునిలబడి,చదువులో ప్రతిభ చూపుతూ,సమాజాన్ని మార్చాలనే సంకల్పంతో ముందుకెళ్లారు అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. స్వతంత్ర్యానంతరం రక్షణ శాఖ మంత్రిగా పదవి అధిష్టించి, దేశానికి ఎంతో సేవ చేశారు.బాబు జగ్జీవన్‌రామ్ జీవితమే ఒక పాఠశాల వంటిది.సామాజిక న్యాయం కోసం,పేద ప్రజల కోసం, వెనుకబడిన తరగతుల కోసం ఆయన పోరాడిన తీరు మనందరికీ ఆదర్శప్రాయం అని,మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం,సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ గారు అన్నారు.ఆ మహనీయులను స్మరించుకుంటూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డియస్పీ సత్తయ్య గౌడ్,ఎఆర్.డియస్పీ నరేందర్, యస్.బి.ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్,ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి,డానియోల్,యస్.బి. ఎస్ఐ యాదవ రెడ్డి,డీసీఆర్బీ ఎస్ఐ బక్కయ్య, సత్యనారాయణ, పెంటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.


- స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త,
- సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.

**బంట్వారం ఏప్రిల్ 5 (ప్రజాక్షేత్రం):** బంట్వారం మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,118వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోసారం వెంకటేశం, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి యాదగిరి, శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశ జ్యోతి స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోసారం వెంకటేశం, ప్రజా ప్రతినిధులు, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం మొగులయ్య, పురుషోత్తం రెడ్డి, ఎన్ నర్సింలు, కావలి శ్రీకాంత్, ఎస్ వెంకటేశం, యువజన సంఘం నాయకులు, కోటిపల్లి బాబురావు, సిరంపురం అనంతయ్య, దొరటి యశ్వంత్, తదితరులు,పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):**
రంగారెడ్డి జిల్లా, అరాంఘర్ చౌరస్తా,బుద్వేల్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు...... పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త. రాజకీయవేత్త.బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి బాబు జగ్జీవన్ రామ్ వచ్చారని తెలిపారు.బాబూజీగా ప్రసిద్ధుడు ,భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని గుర్తు చేశారు.ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని ఆయన సేవలను కొనియాడరు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి ఛైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్,డివిజన్ స్థాయి నాయకులు సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టీజేఎఫ్ లో శ్రీరామనవమి సంబరాలు

**విశాఖపట్నం,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** తెలుగు జర్నలిజం ఫొరం ఆధ్వర్యంలో శనివారం గురుద్వారా దగ్గర ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శ్రీరామ నవమి సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ దసరా,ఉగాది, శ్రీరామ నవమి తదితర ఉత్సవాలను పురస్కరించుకొని తెలుగు జర్నలిజం ఫోరం సభ్యులు ఎంతో ఉత్సాహంగా జర్నలిస్టుల కుటుంబాలను పిలిచి విజయవంతంగా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.జర్నలిస్టులు నిరంతరం కుటుంబాలను పక్కనపెట్టి ప్రజలకు మీడియా ద్వారా ఎన్నో సేవలందిస్తున్నారని కొనియాడారు.అదేవిధంగా అన్ని సాంస్కృతిక కార్యక్రమాలపాటు సామాజిక సేవలో పాల్గొనడం విశేషమని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న టీజేఎఫ్ అధ్యక్షులు ఈశ్వర చౌదరిని అభినందించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన జర్నలిస్టులకు శ్రీరామ నవమి కిట్టున అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,టీజేఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ను ప్రారంభించిన పాస్టర్ డి.మధు కుమార్.

**కొండాపూర్,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని శనివారం తోగర్ పల్లి గ్రామం లో చర్చ్ ప్రగణం లో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను పాస్టర్ డి.మధు కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చలివేంద్రం ద్వారా ప్రజల దాహార్తి తీరుస్తున్న చైతన్య యువజన సంఘాన్ని అభినందించారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డు గ్రహీత రవి ,చైతన్య యువజన సంఘం,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.




## ఐదు టన్నుల బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):**

శుక్రవారం తెల్లవారు జామున సుమారు 5 టన్నుల బియ్యాన్ని తరలిస్తుండగా అనుమానంతో వ్యాన్ తో సహా బియ్యాన్ని అందుబాటులోకి పోలీసులు తీసుకున్నారు. అనంతరం టి నరసాపురం సివిల్ సప్లై డి టి లేకపోవడంతో ఇంచార్జ్ డి టి కే కోట శేషగిరి కు సమాచారం ఇచ్చారు.



## ఏపీ ఎం ఆర్ ఎం నార్త్ జోన్ కన్వీనర్ గా మీర్జాఫర్ అలి

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** మంచ్ ఆంధ్రప్రదేశ్ లోని నార్త్ జోన్ కన్వీనర్ గా సయ్యద్ మీర్జాఫర్ అలి ని యమించడం జరిగింది.నార్త్ జోన్ కన్వీనర్ గా ఎన్నికైన మీర్జాఫర్ అలి మన చింతలపూడి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన వ్యక్తి కావడం సంతోషం పద్ధతిగా విషయం అని బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్జాఫర్ అలి ను అసెంబ్లీ కన్వీనర్ వరప్రసాద్ మండల ప్రెసిడెంట్ మణికుమార్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



# జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ,ఏప్రిల్ 05.(ప్రజాక్షేత్రం):** శాంతి భద్రతల తో పాటు,సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్ శాఖను అభినందించారు.జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమని అన్నారు.పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు,సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరపున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు.ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండ లో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం,అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని,అనుభవం కోసం కృషి చేయాలని,తాను కూడా మొదటి సారి రూ.18 వేలు ఇంటర్న్షిప్ తో బొంబాయి లో పని చేశానని తెలిపారు.ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని,భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి,జాబ్ కోఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.


## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను ఖండించిన బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్

**వలిగొండ,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభోత్సవాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వలిగొండ బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ అన్నారు. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు చేయవలసిన ప్రారంభత్సవాలు కార్యకర్తలు చేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.వెంటనే జిల్లా కలెక్టర్ వారిపై చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రజా పంపిణీ రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం బరిస్తున్నందున అన్ని గ్రామాలలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.పార్లమెంట్లో ఆమోదింపబడ్డ వక్ బోర్డ్ సవరణ బిల్లు పేద ముస్లింలకు ఎంతో ఉపయోగపడుతుందని, అనేకమంది భూకబ్జాకోళ్ల వద్ద ఉన్నటువంటి భూములు పరిరక్షించబడతాయని సుపరిపాలనకు నరేంద్ర మోడీ పాలన పారదర్శకతకు ఈ వక్ బోర్డ్ సవరణ ఒక ఉదాహరణ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏలే చంద్రశేఖర్, కొప్పుల యాదవ రెడ్డి,కందుల తానేష్, లోడ లింగస్వామి, మంద నరసింహ,మారోజు అనిల్ కుమార్,ఎలిమినేటి వెంకటేశం,మందుల నాగరాజు,ఎదురుగట్ల వెంకటేశం,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గూడూర్ మోహన్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

**వలిగొండ,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామం లో ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి సంస్మరణ సభ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఎదుల్ల గూడెం గ్రామానికి మూసి బీమలింగం వద్ద లిఫ్టును పరిశీలించారు.అలాగే టేకులసోమారం గ్రామం లో ఎండిపోయిన వరిసేనును పరిశీలించారు వారు మాట్లాడుతూ తక్షణమే రైతులకు నష్టపరిహారం కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ళ శేఖర్ రెడ్డి గారు మాజీ భువనగిరి శాసనసభ్యులు,కంచర్ల రామకృష్ణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గుండ్రపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన భూతరాజు ఆంజనేయులు కురుపాటి గణేష్

**చండూరు,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** చండూర్ మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలోఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం శనివారం సన్న బియ్యం పంపిణీని చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్.సి డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా చైర్మన్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామన్నారు.పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఆలోచన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లకు తెలంగాణ ప్రజల తరపున మునుగోడు నియోజకవర్గ తరపున ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వం ఉప ఎన్నికలు వస్తేనే రేషన్ కార్డులు ఇచ్చారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగారెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను ,ఎలవర్తి శ్రీను,తీగల కృష్ణయ్య,అనుమల్ల యాదయ్య,కురుపాటి చిన్న నాగేష్ తదితరులు పాల్గొన్నారు



## తల్లిదండ్రులే పిల్లలకు తొలి గురువులు

**ఘనంగా నారాయణ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే**

**ఆటపాటలతో చిన్నారుల సందడి**

**విశాఖపట్నం,అక్కయ్యపాలెం, ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** తల్లిదండ్రులే తమ పిల్లలకు తొలుగురువులని,ఆ తర్వాత స్థానము గురువులదేనిని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ రఘురామ్ అన్నారు. శనివారం ఇక్కడ అక్కయ్యపాలెం జయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నారాయణ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ రఘురామ్ మాట్లాడుతూ పిల్లలు దేవుళ్ళతో సమానమన్నారు. వారికి చిన్ననాటి నుంచే ఆటలు, క్రమశిక్షణ, అంకితభావం దేశభక్తితో ముందుకు సాగే విధంగా తల్లిదండ్రులు అధ్యాపకులు ఉన్నతముగా తీర్చిదిద్దాలన్నారు. చిన్నపిల్లల మనసుకు కష్టం లేకుండా వారికి నచ్చిన రీతిలోనే విద్యా బోధన చేయాలని ఆకాంక్షించారు. కాబట్టి పిల్లల అభిరుచి కి తగ్గట్లుగా ఆటపాటలు, విద్యాబోధన ఉండాలన్నారు. నేటి చిన్నారులు రేపటి భావి భారత పౌరులన్నారు..ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, చిన్నారులను ఎంతగానో అలరించాయి. అలాగే పిల్లలంతా గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా సందడి చేసారు.. పిల్లలు కు అతిధి లు చేతులు మీదుగా బహోమతిలు ప్రధానము చేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ రఘురామ్ వైస్ ప్రిన్సిపల్ జహీదా,లాస్య, ఇతర అధ్యాపకులు,తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## హిజ్రాలను ట్రాన్స్ మాన్,ట్రాన్స్ ఉమెన్ గానే రాయాలి పలకాలి:నేస్తం సోగిఎస్కె ప్రతినిధి అమీషా

**విశాఖపట్నం,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** హిజ్రాలను ట్రాన్స్ మాన్, ట్రాన్స్ ఉమెన్ గానే పలకాలని, అదేవిధంగా మీడియాలో రాయాలని నేస్తం సోగిఎస్కె ప్రతినిధి అమీషా సూచించారు.ఈ మేరకు శనివారం ఉదయం డాబాగార్డెన్స్,విజే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమీషా సమాజంలో ట్రాన్స్జెండర్ వ్యక్తులకు సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరిపారు. ముఖ్యంగా ఇటీవల అనకాపల్లి లో జరిగిన దీపిక హత్య,మీడియా విధానాలు,పద ప్రయోగం గురించి మాట్లాడారు.తాను బయో కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ చేశానని ట్రాన్స్ జెండర్ గా తనను తాను పరిగణించుకున్నానన్నారు. అనకాపల్లి,తాళ్లవలసలో దీపిక దారుణంగా హత్య గురి అయ్యారని వార్తలు వచ్చాయని,దారుణ ఘటన జరిగిన వెంటనే మీడియా స్పందించి ప్రజల వద్దకు తీసుకెళ్లినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పురుషులు, మహిళల విషయంలో అతడు, ఆమె అని సంబోధిస్తారని తెలిపారు.హిజ్రా అంటే దేవుడు అని అర్థమని,హిజ్రా కమ్యూనిటీ అంబ్రెల్లా క్యాటగిరి కింద వస్తుందని అన్నారు.తన విషయంలో అమీషా ఒక ట్రాన్స్ జండర్ ఉమెన్ అని సంబోధించాలని కోరారు. ఆరేళ్లుగా ఎడ్యుకేషన్ విభాగంలో లెక్చరర్ గా పనిచేస్తున్ననన్నారు.ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను టీచింగ్ చేశానన్నారు.తనను పుట్టిన వెంటనే మాన్ అని ముద్ర వేశారని,కానీ తాను ట్రాన్స్ ఉమెన్ అని తెలిపారు. ట్రాన్స్ మాన్ అంటే పుట్టిన వెంటనే ఉమెన్ అని ముద్ర వేస్తారని, కానీ మ్యాన్ గా వాస్తవానికి ఉంటారని తెలిపారు.ఏదైనా సంఘటన జరిగినప్పుడు ట్రాన్స్ జెండర్ అని రాస్తారని,సంఘటనలో ట్రాన్స్ మాన్,ట్రాన్స్ ఉమెన్ అన్నది గుర్తించి మీడియా ప్రతినిధులు రాయాలని కోరారు.

**పోలీసుల సహకారం ఉంటుంది-ఎస్బి సిఐ హుస్సేన్**

వీరికి పోలీసు సహకారం ఉంటుందని స్పెషల్ బ్రాంచ్ షేక్ హుస్సేన్ తెలిపారు. హిజ్రాలు యాచక వృత్తి మానివేయాలని, వారి వారి అర్హతను బట్టి తాము ఉపాధి అవకాశాలు సిపి ఆధ్వర్యంలో కల్పిస్తామని హామీ ఇచ్చారు. దయచేసి యాచక వృత్తి చేస్తూ ముఖ్యంగా ప్రధాన జంక్షన్ ల్లో పాదచారులను వాహన చోదకులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో సంస్థ నాయకులు శివకుమార్,ఎస్సై సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## మొగిలి పాక గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా మన రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఆదేశాల మేరకు రేషన్ షాప్ వద్ద గ్రామ ప్రజలకు సన్న బియ్యం అందజేయడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్,యాస అంజిరెడ్డి,మొగిలి పాక పాపయ్య,మరల మల్లేశం,మహంకాళి సిద్దయ్య చారి,జడిగే వెంకన్న,పబ్బు నరసింహ,చన్నారం మహేష్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## చింతలపూడి పట్టణంలో భారీ వర్షా నికి పడిపోయిన చెట్లు, కరెంటు స్తంభాలు,షెడ్లు


**చింతలపూడి,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** మండల కేంద్రమైన చింతలపూడి పట్టణంలో మధ్యాహ్నం ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షానికి ఇళ్లపై కప్పులు షెడ్డు రేకులు వైన్ షాప్ రేకులు ఎగిరిపోయాయి.చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగి రోడ్లు మీద పడిపోయాయి.దీంతో పట్టణం లో ఉన్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎండగా ఉన్న టైం లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఎదురుగాలతో భారీ వర్షంపడటంతో రైతులకు అపార నష్టం కలిగిందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు వెంటనేస్పందించి పోలీస్ శాఖ విద్యుత్ శాఖ స్పందించి నేలకొరిగిన కరెంటు స్తంభాలను చెట్లను లైన్ క్లియ రన్స్ చేశారు. ఆగిపోయిన బస్సులు లారీలు వాహనాలు సాఫీగా వెళ్లయి.ఇటువంటి వర్షం ఇప్పుడు వరకు పడలేదని రైతులు వా పోతున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

- తరుగు తూకంలో మోసాలను అరికట్టాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నీడ షెడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలి

**చండూరు,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** రబి సీజన్ ధాన్యం వచ్చిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని,తరుగు తూకంలో మోసాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,సిహెచ్ లక్ష్మీనారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రవి సీజన్ ధాన్యం వచ్చిందని కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి తరుగు, తూకాలలో మోసాల ఆరికట్టి కొనుగోలు కేంద్రాలలో రైతాంగానికి హమాలీలకు మంచినీళ్లు నీడ చెట్లు తగిన సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో రవి సీజన్లో వరి ధాన్యం బాగా పండిందని రైతాంగం అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు అక్కడక్కడ ప్రారంభించారని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించి తగిన సౌకర్యాలు కల్పించి తరుగు పేరుతో రెండు కేజీలు, తూకాల్లో మోసం జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతున్నందువల్ల ఇలాంటివి జరగకుండా రైతాంగానికి తగిన న్యాయం జరిగే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో టెంటు వేసి మంచినీళ్లు సౌకర్యం కల్పించి హమాలీలను రైతాంగానికి వడదెబ్బ తగలకుండా ప్రజలనుకాపాడాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో తూకాల్లో మోసం తరుగు పేరుతో తీయడం లాంటి సంఘటనలు జరుగుతున్నందున అధికారులు మరింత జాగ్రత్తతో వ్యవహరించాలని కోరారు. లేకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం,చిట్టి మల్ల లింగయ్య,వరికుప్పల ముత్యాలు,ఈరటి వెంకటయ్య,కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్




**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** బాబు జగజీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకుని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ చింతలపూడి పట్టణంలో ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్నటువంటి బాబు జగజీవన్ రామ్ గారి విగ్రహానికి మరియు డా. బి. ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ దేశానికి తొలి మాజీ ఉప ప్రధానిగా చేసిన ఘనత జగజ్జీవన్ రామ్ కి దక్కిందని అలాగే ఆయన ఆయన చేసినటువంటి పదవులు ఎన్నో ఉన్నాయని,ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత అని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దేశానికి రెండు కళ్ళు లాంటివారని చెప్పి కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి వేడుకలు పోతుగల్ గ్రామంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి సరదా నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పీసరి సురేందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పామేనా నరసింహులు ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో షాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, బండ మహేందర్ గౌడ్, మండల కోఆప్షన్ నెంబర్, అయూబ్, పోతుగల్ మాజీ సర్పంచ్, రవీందర్ నాయక్, పోతుగల్ గ్రామ యూత్ మెంబర్స్, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మంద కృష్ణ మాదిగ





బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**సమతావాది,స్వాతంత్ర సమర యోధుడు, రాజ్యాంగ పరిషత్ సభ్యులు, ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని బషీర్ బాగ్ చౌరస్తాలో ఆ మహనీయుడి విగ్రహానికి ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అలాగే దళిత పీడిత సమాజానికి చేసిన సేవను గూర్చి తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ కి భారత రత్న ప్రకటించేలా చూడాలని ప్రధాని నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి,ఎం ఎస్ ఎఫ్ మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మంగళారం గ్రామంలో ఘనంగా జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మొయినాబాద్,ఏప్రిల్ 05 (ప్రజాక్షేత్రం):** మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పలువురు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతి కొరకు అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధుడు స్వాత్యంత్ర సమర యోధుడని స్మరించుకున్నారు.ఆయన గొప్ప సంఘ సంస్కర్త,గొప్ప రాజకీయా నేత,పేరు ప్రఖ్యాతలు పొందిన బడుగు బలహీనవర్గాల ఆశ జ్యోతి, సమ సమాజ స్థాపన కొరకు తన వంతు కృషి చేసి ప్రపంచ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ బట్టు మల్లేష్,గ్రామ పెద్దలు బ్యాగరి రాములు,బొర్ర శంకర్,నాగులపల్లి రాములు,గడ్డమీది విష్ణు గౌడ్, పులగూర్ల గోపాల్ రెడ్డి,ముటుపూరి వెంకటేష్, తలారి రాజు,గన్నెపాగ నర్సింగ్ రావు, ఆవిషిపేట్ అంజనేయులు గౌడ్,బొర్ర రాజు,నడిమింటి రత్నం,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చేగూరి రాజు,ఉపాధ్యక్షులు గన్నెపాగ ప్రసాద్,ట్రెజిరర్ తలారి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గన్నెపాగ శేఖర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**జమ్మికుంట ఏప్రిల్ 5 (ప్రజాక్షేత్రం):**తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో స్థానిక జమ్మికుంట మండలంలోని కోరపల్లి రోడ్డులో గల మార్కెట్ కమాన్ దగ్గర ఏర్పాటు చేసిన భారత దేశ మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈ సందర్భంగా నాయకులు రాచపల్లి వంశీ పులాల నరేష్ రాచపల్లి సాగర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం భారతదేశంలోని ప్రజలకు కావాల్సిన సేవలను అందించారు అలాగే ప్రజలు ఆయన మార్గంలో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉండాలని కోరారు అలాగే జమ్మికుంట లోని కోరపల్లి రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ గల కామాన్ వద్ద మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఈ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయిన వొడితెల ప్రణవ్ బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీజిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు శనిగరపు తరుణ్ కుమార్, రాచపల్లి అశ్విన్, గరిగంటి శ్రీధర్, కుక్కల రమేష్, గరిగంటి లింగమూర్తి, ముంజల రాజేష్, కొలిపాక శ్రీను, గరిగంటి వాసు, గరిగంటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## డా.బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ బీ యం సంతోష్

- జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు
- జిల్లా షెడ్యూల్ కులాల అధికారిణి సరోజ
- మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంజిపేట పరుశురాం

**జోగులాంబ గద్వాల,ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో,షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారు ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో వారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ బియ్యం సంతోష్,ఎస్ పి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు మాట్లాడుతూ....స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఇదే మా నమస్సుమాంజలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అధికారిణి సరోజ,మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంజిపేట పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ.

**కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్**

**జమ్మికుంట ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జీడి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న 15వ వార్డు కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్ ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ జీడి లక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలపై స్పందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైస రమేష్ పాతకాల అనిల్ బాణాల సుధాకర్ కిషన్ కమలాకర్ రఘు తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

**పాల్వంచ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**


స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శనివారం నాడు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంగా విద్యార్థుల ఆనందం, భావోద్వేగం మిళితమైన అపురూప క్షణాలను అందరూ ఆస్వాదించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురు అయ్యే ప్రతి సవాలను అవకాశంగా మార్చుకొని తమ కల లను నిజం చేసుకోవాలని, తమకున్న క్రమశిక్షణ ధైర్యం సమర్థత విజయానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఈ పాఠశాలలో పొందిన జ్ఞానం తమకు భవిష్యత్తులో మార్గ నిర్దేశం చేస్తుందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎప్పటికీ గుర్తుండి పోతుందని, ఈ పాఠశాలతో ఏర్పడిన అనుబంధం, పొందిన విద్య విలువలు ఆటలు పరీక్షల ఒత్తిళ్లు టీచర్ల శిక్షలు మరచిపోలేని మధురస్మృతులు గా మిగిలిపోతాయని భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని భావోద్వేగంతో తెలియజేసినారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి... పాట ప్రదర్శన ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లి దండ్రులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి 10 పదివేల రూపాయల ఆర్థిక సహాయం

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**

**జమ్మికుంట ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య అను కార్మికుడి తల్లి మరణించినందున ఆయన ఇంటికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మండల గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు వెళ్లి పరామర్శించి జమ్మికుంట మండల యూనియన్ సహకారంతో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏండిగా రవీందర్రావు, లద్దనూరు కుమార్ కమిటీ సభ్యులు కోశాధికారి, మేక మల్ల రాము, సమ్మయ్య చేతికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పేరుగు అశోక్, ఆసాల సారయ్య, కమిటీ సభ్యులు, రాచపల్లి మొగిలి, రవి, భద్రయ్య, సంపత్, సతీష్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.



## రాములోరి కళ్యాణానికి వచ్చేభక్తుల కొరకు వైద్య శిబిరం సర్వం సిద్ధం

**-డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ**



**జమ్మికుంట ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు వైద్య శిబిరం కు అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలుపుతూ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు వైద్య శిబిరం షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తారని అందుకు తగ్గట్టు వైద్య సిబ్బందిని డిప్యూటేషన్ పై వైద్య శిబిరంకు కేటాయించడం జరిగిందని ఈ శిబిరంలో ముఖ్యంగా స్నేక్ బైట్ వ్యాక్సిన్, డాగ్ బైట్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని అలాగే ఎన్ సి డి స్క్రీనింగ్ అబా కార్డ్స్ జనరేట్ చేయడం జరుగుతుందని శుక్రవారం సభ ఆరోగ్య మహిళా కార్యక్రమం, టిబి గురించి జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ అవగాహన కల్పిస్తారని 108 సర్వీస్ అందుబాటులో ఉంటుందని ఎవరికైనా అనుకోని ప్రమాదం జరిగితే వారికి ప్రథమ చికిత్స చేసి అవసరం మేరకు పై ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని భక్తులకు ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తితే వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమేరకు మందులు ఇవ్వడం జరుగుతుందని ఈ వైద్య శిబిరంను భక్తులందరూ సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావుకు భారతరత్న ఇవ్వాలి

- ఓటమి ఎరుగని రాజకీయ దురంధరుడు బాబు జేగ్జీవన్ రావ్
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ

**పెద్దేముల్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**ఏప్రిల్ 5న స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత దేశ మాజీ ఉప ప్రధాని డా,బాబు జేగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా జనగాం గ్రామంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె,మల్లికార్జున్ మాదిగ, స్వామిదాస్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు బాబుజి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారూ అనంతరం మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ బాబు జేగ్జీవన్ రామ్, మహాత్మ గాంధీ స్వాతంత్ర పోరాటానికి ఆకర్షితుడై విద్యార్థి దశనుంచే దేశ విముక్తి కోసం ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించి జైలు జీవితం గడిపిరని అనంతరం దేశ రాజకీయాల్లో కూడా అడుగు పెట్టి దాదాపు 10సార్లు ఎంపీ గా 30సం"రాలకు పైగా కేంద్ర మంత్రిగా వివిధ శాఖల్లో పనిచేసి ఈ దేశానికి అశేషమైన సేవలు అందించారు, ఆయన రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పాకిస్థాన్ తో యుద్ధం జరిగినప్పుడు భారత్ గెలుపులులో ఆయన కీలక పాత్ర పోషించారు, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవం తీసుకొచ్చి రైతులకు ప్రత్యేక వెసులు అందించి పంటలు ఎక్కువగా పండించి భారత దేశంలో ఆకలి లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సభ్యుడు టి,రాజు మాదిగ, జి.నర్సింలు మాదిగ, గుమ్మడి రమేష్ మాదిగ,డేవిడ్ మాదిగ, శివ కుమార్, దస్తప్ప, రాజు, వెంకట్, శ్రీనివాస్, రవీంద్,సకలి నర్సింలు, టి.దేవప్ప, దేవదాస్, సుధాకర్, ప్రణయ్, శ్రీకాంత్, అశోక్, శేఖర్, నరేష్ యాదవ్, అనంతి, జి.నర్సింలు, మైసప్ప, బోసప్ప తదితరులు పాల్గొన్నారు...



# డా.బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి

- ఉస్మానియా యూనివర్సిటీలో డా.బాబు జగ్జీవన్ రామ్ పేరు మీద స్టడీ సెంటర్ (ఛైర్) ఏర్పాటు చేయాలి.
- ఓయూలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు




**హైదరాబాద్ ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**అఖండ భారతావని చరిత్రలో 50 సంవత్సరాలకు పైగా ఉత్తమ పార్లమెంటు సభ్యునిగా,32 సంవత్సరాలకు పైగా కీలక శాఖలకు మంత్రిగా ఉండి దేశానికి సేవలందించిన భారతదేశ మొదటి దళిత ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు, సమతవాది, గొప్ప పరిపాలనాధ్యక్షుడు డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు ఆర్ట్స్ కాలేజి ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి విద్యార్థి నాయకులు విద్యార్థుల సమక్షంలో పూలమాలవేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగలు మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్యం కోసం చిన్నతనంలోనే జైలు జీవితం గడిపి దేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా మొదలుకొని రక్షణ శాఖ మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా పలు కీలక మంత్రిత్వ శాఖలకు మంత్రిగా బాధ్యత వహించి వన్నెతెచ్చిన గొప్ప మహనీయుడు, రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా ఉండి దళితులు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం దేశ భవిష్యత్తు కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించి రిజర్వేషన్లను కొనసాగించడంలో చట్ట సభలలో కీలక పాత్ర పోషించిన డా.బాబు జగ్జీవన్ రామ్ కు తక్షణమే భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది. దేశంలోని పలు యూనివర్సిటీలలో నెలకొల్పిన విధంగానే ఉస్మానియా యూనివర్సిటీలో కూడా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్టడీ సెంటర్ (ఛైర్) ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ వీసీని, అధికార యంత్రాంగాన్ని కోరుతున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలపైగా తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా డా.బాబు జగ్జీవన్ రామ్ ఆలోచన విధానాన్ని, వారి త్యాగాన్ని, సేవను, స్ఫూర్తిని గ్రామ గ్రామాన తెలియజేస్తున్న విధంగానే.. యూనివర్సిటీ విద్యార్థి నాయకులుగా, విద్యార్థులుగా నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో డా.వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ, డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, జార్జి రెడ్డి పిడిఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ దివ్య చరితం

దశరధుని యజ్ఞఫలితం....
కౌసల్య, సుమిత్ర, కైకేయీ పుత్ర సంతానం
విష్ణుమూర్తి అధ్భుత అవతారం ....
శ్రీరాముని జననం
ఇది అయోధ్య నగర ఆనంధమయం ....
భూలోకావాసులెన్నో జన్మల పుణ్య ఫలం
విశ్వామిత్ర లోక కళ్యాణ యజ్ఞం ..
రాక్షసమాయతో అంతా ఆటంకమయం
రామలక్ష్మణుని శిష్య రికం ....
తాటకి సంహారంతో గురు దక్షణ సమర్పితం
ప్రారంభయ్యేను జానకమ్మ స్వయవరం ....
శివ దనస్సు నెక్కిపెట్టిన
కోదండరామునితో వివాహ పరిణయం
యుగయుగాలకే వీరి దాంపత్యం ఆదర్శప్రాయం
మందర చెప్పడు మాటల నైపుణ్యం...
తద్వారా కైకేయి లో పెరిగిన స్వార్ధ గుణం
కోరెను గదా భరతుని పట్టాభిషేకం ....
శ్రీరాముని పధ్నాలుగేళ్ల ఆరణ్యవాసం
కలిగెను ధశరధుని మనస్తాపమరణం
నేరవేరేనె శ్రవణుని తల్లిదండ్రుల శాపం
శ్రీరాముని పై సూర్పనక నీడ ...
లబించేను లక్ష్మణుడితో చేదనుభువము .
బంగారు జింక పై సీతమ్మ ఆరాటం
నెరవేర్చుటకు అయోధ్యరాముని పోరాటం .
ఇంతలో దృష్ట రావణుని ప్రవేశం ....
అంతలో గీత దాటిన సీతాపహరణం.
ఫలితం దక్కని జటాయువు ఆఖరిపోరాటం ....
కొనొపిరితో రామునిపాదలకు చేర్చిన సందేశం
జరిగెను సుగ్రీవ మైత్రి వనం.....
దారిలో మహావీర వాలి సంహారం
కలిసేను రామభక్త హనుమాన్ ....
పంపేను సీత ఆచూకీ కోసం
ఆశోకవనంలో సీతా దర్శనభాగ్యం ....
ఆంజనేయుని లంకా దహహనం
వెనువెంటనే వానరుల వారధి నిర్మాణం ....
దశరధ రాముడి కొరకు సముద్రుడు సహకారం
మొధలయ్యేను వానర రాక్షక సంగ్రామం ....
కుంభకర్ణ ,ఇంద్రజిత్ మరణంతో లంకేశ్వడి లో కలవరం
ఎట్టకేలుకు రామబాణం తో త్రిలోకధీశుడు పతనం ....
పట్టెను వీభీషణ పట్టాభిషేకం
శీలపరీక్ష కు జనకపుత్రి సీతామాతా అగ్నిప్రవేశం .......
ఇదియే అయోధ్య రామ దివ్య చరితం

శివ్వాం . కిరణ్ కుమార్ ,
ప్రధానోపాధ్యా యులు
డిఎవి పబ్లిక్ స్కూల్,
సీలేరు
అల్లూరి సీతారామరాజు( జిల్లా)



## వీర హనుమాన్ శోభాయాత్ర వాల్ పోస్టర్ విడుదల

**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**ఏప్రిల్ 12న హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర వాల్ పోస్టర్ ను శనివారం చేవెళ్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్, గోంగుపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ... చేవెళ్ల నగరంలోని హనుమాన్ మందిర్ నుంచి నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర ఈసారి కూడా రెట్టింపు స్థాయిలో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి హిందువు తనకు తాను సొంతంగా ఆలోచించి వాస్తవాలను తెలుసుకోవాలని.. సంఘటితమైతేనే సంక్షేమంగా ఉంటామని విషయం గ్రహించాలన్నారు. కులాలకు అతీతంగా అందరం జాగృతమైతేనే హిందువుల మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. రాజకీయాలు, కులాలకు అతీతంగా హిందూ శక్తి ప్రదర్శన కోసం ప్రతి ఇంటి నుంచి ఒక హిందూ కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, రాఘవేందర్ చారి, నక్క మహేష్, మందుమూల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గండు రవీందర్, న్యాయవాది మల్లేష్, మద్దెల విట్టలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ**

**శంకర్ పల్లి ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**స్వాతంత్ర సమర యోధుడు, దళిత జనబాంధవుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ సూచించారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శంకర్ పల్లి మండల కేంద్రంలోని మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల వికాసం కోసం నిర్విరామంగా కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శాలు అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ పదవుల్లో దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపిన మహనీయుడి చరిత్ర భావితరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ, మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ల రామచందర్, నర్సింలు, ఉపాధ్యాయులు ఆశీర్వాదం సేవ ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్, ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు కుశాల్ తెలంగాణ ఉద్యమకారుడు పండిత్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, ప్రశాంత్, సుధాకర్ రెడ్డి, నజీర్, ఉపాధ్యాయులు గోపాల్, శీను, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి 05(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ చౌరస్తా వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసిన, తాళ్లపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షులు అక్క మల్లలంజయ్య మాజీ ఎంపీటీసీ జోగు వెంకటయ్య, షాబాద్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, అనంతరం నాయకులు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ గారు, 19o 8, సంవత్సరం, ఏప్రిల్ న, బీహార్ రాష్ట్రంలో చాంద్వా గ్రామంలో, శోభిరామ్, బసంతి దేవి దంపతుల కు జన్మించారు. ఆరవ ఏట తన తండ్రి మరణించారు, 1913 వ సంవత్సరం చాంద్వా గ్రామం, వరద తాకిడికి గురైంది, బాల్యం, దశలో, స్కూల్లో, కుండలో నీళ్లు, తాగనివ్వని కులదీక్షను, ఎదుర్కొన్న, నాటి నుంచి మొదలు కొంటే ఆయన కష్టం వ్యక్తిత్వం వికాసం సాధించి పెట్టిన సంస్కరణలు, చట్టాలు, వర్ణానితం, దేశానికి 1931లో కలకత్తా విశ్వవిద్యాలయంలో, బీఎస్సీ, డిగ్రీ పాసయ్యారు, 1935వ, సంవత్సరంలో డాక్టర్ బీర్బల్ కుమార్తె అయిన సౌభాగ్యవతి ఇంద్రాణి దేవితో వివాహం జరిగింది, వీరికి ఇద్దరు సంతానం, వారి పేర్లు సురేష్ కుమార్, మీరా కుమారి, 1934 సంవత్సరం నుండి, 1942 సంవత్సరం వరకు డిప్రెసెంట్ క్లాస్ లీగ్ అధ్యక్షుడిగా ఉన్నారు, ఉత్తరాదిలో జరిగిన అనేక సామాజిక పోరాటాలలో ప్రధాన భూమిక పోషించారు, ఆయన, 1936వ సంవత్సరంలో, భారత చట్టం, ప్రకారం, శాసనమండలికి, రీడర్వుడు, అభ్యర్థి, నామినేషన్ చేయబడ్డారు, 1942 వ సంవత్సరం, క్విట్ ఇండియా, ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారు, 1946వ సంవత్సరంలో నెహ్రూ అధ్యక్షతన, అభ్యంతర ప్రభుత్వాన్ని వైస్రాప్ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో, కార్మిక శాఖ మంత్రిగా, అందరికన్నా చిన్న వయసులో ఉన్నందున ఆయనను, బేబీ, మినిస్టర్, గా పిలిచేవారు. ఈ క్రమంలో జగ్జీవన్ రామ్ ఐక్య రాజ్యసమితి, జెనీవా నగరంలో జరిగిన మహాసభకు వెళ్లి తిరిగి వస్తుండగా, విమాన ప్రమాదంలో తన కాలు విరిగిపోవడం వలన, ఆర్టికల్ 17 పై జరుగుతున్న, చర్చకు హాజరు కాలేకపోయాడు, కానీ రాజ్యాంగ మహాసభ, అసెంబ్లీకి అంబేద్కర్,ను రాకుండా కుట్ర చేసి, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సరైన తీరులు అమలు చేయకుండా ,కుట్రలు జరుగుతుంటే నేను లేకున్నా మా బాబు జగ్జీవన్ రామ్ వెళితే న్యాయం జరుగుతుందని ఆలోచించి బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ కు రిలేకర్ రాశారు. కాలు విరిగి బెడ్ పై ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ మాటలు గౌరవించి రాజ్యాంగ అసెంబ్లీ కీలకపాత్ర వహించి దాని కాపాడాడు రాజ్యాంగ అసెంబ్లీ కీలకపాత్ర వహించి దాని కాపాడుకోవడమే కాకుండా రాజ్యాంగం వచ్చిన ఆరు సంవత్సరాల లోపే అంబేద్కర్ గారు చనిపోతే దానిని 1986 వరకు కాపాడుకున్న వ్యక్తి, బాబు జగ్జీవన్ రామ్ గారు, జగ్జీవన్ రామ్ మరణం అనంతరం ఈ దేశంలో రాజ్యాంగాన్ని ఒక్కొక్క పేజీ ఏ విధంగా తొలగించేస్తున్నారు, మనం చూస్తూనే ఉన్నాం, బాబు జగ్జీవన్ రామ్, ప్రపంచంలో,ఎవ్వరికి సాధ్యపడనంత, రీతిలో 50 సంవత్సరాలు పార్లమెంటు మెంబర్గా,అందులో 33 సంవత్సరాలు, మంత్రిగా అనేక శాఖలకు మంత్రిగా వ్యవహరించి, ముఖ్యంగా కార్మిక మంత్రిగా ఉండి, ఇప్పుడు కార్మికులుగా అనుభవిస్తున్న ఎన్నో సదుపాయాలు, అతిపెద్ద కీలకమైన 12 శాఖలు, 1946 47, ప్రాంతంలోనే ఈ దేశానికి సాధించి పెట్టాడు, 1952 కమ్యూనికేషన్, మంత్రిగా ఉండి అందులో దళితులకు ఉద్యోగాలు, గాని, రిజర్వేషన్స్, గాని ఎన్నో నూతన శాఖలు ప్రారంభించి, బ్యాంకుల జాతీయ కరణ జాతీయ క్రమంలో గాంధీతో చర్చలు చేసి, అవి దళితులకు జరిగింది, ఆ తర్వాత వ్యవసాయ మంత్రిగా ఆహార మంత్రిగా ఈ దేశ విభజన తర్వాత, దేశంలో అనుగారిన వర్గాలు అన్నమో రామచంద్రాన్ని అర్ధనాదాలు దిగనిపిస్తున్న, సందర్భంలో పి ఎల్ 480 అమెరికా అనే ప్రోగ్రాం ద్వారా ఆహార సరుకులను అమెరికా నుండి దిగుమతి చేసుకునే వారం నేను మంత్రిగా ఉన్నంతకాలం దేశంలో ఆకలితో ఎవరిని చావనీయనని నినాదంతో ముందుకెళ్లి అందరికీ అన్నం పెట్టిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నరసింహులు, ఆయా గ్రామాల దళిత నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పోతుగల్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05**(ప్రజాక్షేత్రం):రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి వేడుకలు పోతుగల్ గ్రామంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి సరదా నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పీసరి సురేందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పామేనా నరసింహులు ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో షాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, బండ మహేందర్ గౌడ్, మండల కోఆప్షన్ నెంబర్, అయూబ్, పోతుగల్ మాజీ సర్పంచ్, రవీందర్ నాయక్, పోతుగల్ గ్రామ యూత్ మెంబర్స్, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ నమూనా గృహాన్ని పరిశీలించిన
# కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):**

వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చునని వారు సూచించారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ (నమూనా గృహాన్ని) సందర్శించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే సూచించారు. వారితోపాటు డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.





# 31ఏళ్ల ఏజ్ గ్యాప్ విషయమే కాదు..!

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తాజాగా 'సికిందర్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక హీరోయిన్‌గా నటించింది. అయితే ఈ సినిమా రిలీజ్ అయినప్పటి నుంచి వీరిద్దరి మధ్య ఉన్న 31ఏళ్ల ఏజ్ గ్యాప్ అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై చాలా మంది రకరకాలుగా మాట్లాడారు. సోషల్ మీడియాలో సైతం ఈ అంశంపై హల్‌చల్ చేసింది. కాగా తాజాగా దీనిపై 'గదర్ 2' నటి అమీషా పటేల్ స్పందించారు. అసలు సినిమాల్లో నటీనటుల మధ్య 31ఏళ్ల ఏజ్ గ్యాప్ అనేది మ్యాటరే కాదన్నారు. సినిమాల్లో తనకంటే వయసులో చాలా పెద్ద హీరోల సరసన నటిస్తున్న హీరోయిన్లు చాలా మంది ఉన్నారని, ఇది ప్రతి ఇండస్ట్రీలో జరుగుతున్నదేనని చెప్పారు.

"నేను కూడా నాకంటే వయసులో చాలా పెద్ద హీరోలతో కలిసి వర్క్ చేశాను. 'గదర్ 2'లో సన్నీదేవోల్‌తో కలిసి నటించాను. ఆయనకు, నాకు మధ్య 20 ఏళ్ల వ్యత్యాసం ఉంది. కానీ, మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు నచ్చింది. ఆ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అలానే సల్మాన్, రష్మికల జోడిని కూడా ఆడియన్స్ ఆదరిస్తున్నారు. నాకూ 'సికందర్' నచ్చింది. మంచి విజయాన్ని సొంతం చేసుకుంటోంది. కారణం లేకుండా ఏ సినిమా విజయం సాధించదు. ఆ సినిమాలో కంటెంట్ ఉంది" అని తెలిపారు.

అయితే ఏజ్ గ్యాప్ విషయంపై సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో సల్మాన్ ఖాన్ కూడా స్పందించాడు. "హీరోయిన్‌కు గానీ, ఆమె తండ్రికి గానీ లేని సమస్య మీకెందుకు? రష్మికకు పెళ్లై పాప పుడితే ఆమె కూడా బిగ్ స్టార్ అవుతుంది. కలిసి నటిస్తాం. అప్పుడు కూడా.. తల్లిగా రష్మిక అనుమతి తప్పనిసరిగా తీసుకుంటా" అని సమాధానమిచ్చారు.

# దేవర2 మొదలయింది..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా "దేవర". శివ కొరటాల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమాకి సీక్వెల్ గా "దేవర 2" కూడా రాబోతుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ ''వార్'' సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఆ సినిమా షూటింగ్ మరో రెండు నెలల్లో పూర్తి కాబోతుంది. ఎన్టీఆర్ ఆ తరువాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ సినిమా చేస్తాడు. ఈ క్రమంలోనే "దేవర 2" సినిమా షూటింగ్ కూడా ఒకేసారి చేయాలి అని ఎన్టీఆర్ ప్లాన్ చేస్తున్నాడు. ఈ క్రమంలో కొరటాల శివ కూడా సినిమాకి సంబంధించిన పనులు ఇప్పటికే ప్రారంభించాడు. "దేవర 2" సినిమా షూటింగ్ కోసం కోసం ఉత్తర కన్నడలోని కుంటాలో భారీ సెట్లు నిర్మిస్తున్నారు. అక్కడే కీలకమైన సన్నివేశాలను డైరెక్టర్ చిత్రకరించబోతునట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ సెట్స్ లో ఎన్టీఆర్ జూన్ లో అడుగుపెట్టనున్నారు అని తెలుస్తోంది.



# ధనుష్ 'ఇడ్లీ కడై' వచ్చేది అప్పుడే..!



తమిళ స్టార్ 'ధనుష్' ఎప్పటికప్పుడు వినూత్న కథలతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతుంటాడు. తాజాగా 'ఇడ్లీ కడై' అంటే ఇండ్లీ కొట్టు అని అర్థం. ఈ టైటిల్‌తో తన కొత్త సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇందులో నిత్యామీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ డేట్ కూడా ఫిక్స్ చేశారు. ధనుష్ 'ఇడ్లీ కడై' ఏప్రిల్ 10న తెరుచుకుంటుందని ప్రకటించారు. కానీ కొన్ని కారణాలతో ఈ సినిమా విడుదల వాయిదా పడింది. దీంతో ధనుష్ ఫ్యాన్స్ నిరాశ చెందారు. అయితే తాజాగా వారికి ఫుల్ జోష్ ఇచ్చే న్యూస్ చెప్పాడు ధనుష్. 'ఇడ్లీ కడౌ' కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశాడు. తన సినిమా దేశవ్యాప్తంగా అక్టోబర్ 1న విడుదలవుతుందని ప్రకటించాడు. ప్రస్తుతం దీని చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అరుణ్ విజయ్, ప్రకాశ్ రాజ్, షాలినీ పాండే కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా వాయిదా పడనుందంటూ వార్తలు రాగా నిర్మాత వాటిని ఖండించారు. అనుకున్న సమయానికే దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు. కానీ, షూటింగ్ ఆలస్యం కావడంతో దీన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

## కూలీ, వార్-2 మధ్య బాక్సాఫీస్ ఫైట్..

# గెలుపెవరిదో..!

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం ''కూలీ'' సినిమాలో నటించాడు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా పాన్ ఇండియన్ భాషల్లో విడుదల కానుంది. అనిరుధ్ సంగీతం అందించిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి భారీ అప్డేట్ బయటికి వచ్చింది. ఈ సినిమా రిలీజ్ తేదిని చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా ఆగస్ట్ 14న థియేటర్లలో విడుదల కానుంది ప్రకటించారు. దీనికి సంబంధించిన అధికారక పోస్టర్ ను రిలీజ్ చేసారు. ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున, అలాగే బాలీవుడ్ హీరో ఆమిర్ ఖాన్ కీలక పాత్రల్లో నటించారు.

అయితే అదే రోజు టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటించిన ''వార్ 2'' సినిమా కూడా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతుంది. ఈ క్రమంలో రెండు సినిమాలుపై భారీ అంచనాలు ఉన్నాయి. ఒకే రోజు ఈ రెండు సినిమాలు విడుదల కావడంతో బాక్సాఫీస్ విధ్వంసమే అని ఫ్యాన్స్ అంటున్నారు. మరి పోటీలో ఎవరు గెలుస్తురో చూడాలంటే వెయిట్ చేయాల్సిందే.






Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330